రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న ఆటో యూనియన్ నాయకులు

రోడ్డున పడ్డ ఆటోకార్మికుల బతుకులు

ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ యాదవ్

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 16 : కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రం లో ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆ యూనియన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పోలవేణి అశోక్‌కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం డ్రైవర్లు, ఓనర్లు తమ ఆటోతో అంబేద్కర్ సెంట ర్‌లో నిర్వహించిన సమ్మెలో పాల్గొని నిర సన తెలిపారు. ఈ సందర్భం గా అశోక్‌కు మార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ లకు ఫ్రీ బస్సు సౌకర్యం కల్పించడంతో తమ ఆటోల్లో ఎవరూ ఎక్కక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామన్నారు. డ్రైవర్లు, ఓనర్ల కుటుంబాలకు రాష్ట్ర ప్రభు త్వం నెలకు రూ. 12వేల చొప్పున జీవ భృతి కల్పించాలన్నారు. అలాగే రూ. వెయ్యి కోట్లతో ఆటో కార్పొరేషన్ ఏర్పా టు చేసి తమ కుటుంబాలను ఆదుకోవా లన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, ఓనర్లు అసోసియేషన్ అధ్యక్షుడు బీ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రవీందర్, నాయకులు వంశీ, అంజన్న, రఘురాం, రమేశ్, సుధాకర్ పాల్గొన్నారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం

రేగొండ: సూర్యవాహన సేవలో భక్తులు

మహదేవపూర్, ఫిబ్రవరి 16 : మండలం లోని ఎల్కేశ్వరంలో శుక్రవారం సీతారా ముల కల్యాణ మహోత్సవ వేడుకలు కన్నులపండువగా నిర్వహించారు. ఉద యం 8.30 గంటలకు హోమం నిర్వహిం చారు. భక్తులు భారీగా తరలివచ్చి కల్యా ణాన్ని తిలకించారు. కార్యక్రమంలో అరు ణ్, అర్చిత్ ప్రహ్లాదాచార్యులు, వికాస త రంగిణి అధ్యక్షుడు కిషన్‌రావు, కార్యదర్శి రవీందర్‌రెడ్డి, కోశాధికారి శేఖర్, సభ్యులు

ఆలయాల్లో రథ సప్తమి వేడుకలు..

రేగొండ : కొడవటంచ లక్ష్మీనరసింహ స్వామి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆల యాల్లో శుక్రవారం రథ సప్తమి వేడుకలు వైభవంగా జరిగాయి. కొడవటంచలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మూడు వేళల్లో పూజలు చేశారు. అనం తరం స్వామి వారిని సూర్యవాహన సేవ నిర్వహించారు. ఆలయ ఈవో బిల్లు శ్రీని వాస్, చైర్మన్ మాదాటి అనిత, ధర్మకర్తలు మాదాటి కర్ణాకర్‌రెడ్డి, గండి తిరుపతి, గైని కుమారస్వామి, పోగు సుమన్ పాల్గొన్నా రు. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి అనుబంధ సూర్యనారాయణస్వామిని అర్చకులు వేద పండితులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఆలయ సూపరింటెం డెంట్ శ్రీనివాస్, కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్, ఎంపీటీసీ మమత, ధర్మకర్తలు స మ్మయ్య, శ్యాంసుందర్, భక్తులు పాల్గొ న్నారు.వెంకటేశం,రాజయ్య పాల్గొన్నారు.

సేవాభావంతో విధులు నిర్వర్తించాలి



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో అంకిత్

తాడ్వాయి, ఫిబ్రవరి 16: మేడారం జాతర విధు లను సేవాభావంతో నిర్వ ర్తించాలని ఐటీడీఏ పీవో అంకిత్ సూచించారు. శుక్ర వారం మేడారంలోని ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో జాతర విధులు నిర్వర్తించే అధికారులకు 2వ విడుత శిక్షణ కార్యక్రమంలో ఆయ న మాట్లాడారు. అధికారులు జాతర విజ యవంతానికి కృషి చేయాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదే శించారు. పారిశుధ్య కార్యక్రమాలను ఎ ప్పటికప్పుడు నిర్వహించాలని తెలిపారు. జాతర విధుల్లో అధికారులు సహనం కోల్పోకుండా పనిచేయాలన్నారు. గిరిజన మ్యూజియం వద్ద భక్తులకు సేవలు అం దించేందుకు ఏర్పాటు చేసిన 40 ద్విచక్ర వాహన అంబులెన్స్‌లను ప్రారంభిం చారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్, అధి కారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రంపై కార్మికుల కన్నెర్ర

బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలపై ఆగ్రహం

- దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో కార్మికుల నిరసనలు, ధర్నాలు

వాజేడు: ర్యాలీ తీస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశ కార్యకర్తలు

కృష్ణకాలనీ/ గణపురం/భూపాలపల్లి రూరల్/ మహదేవపూర్/ కాటారం(మహాముత్తా రం)/ ములుగు రూరల్/ వాజేడు /ఏటూరునాగా రం/ వెంకటాపురం (నూగూరు), ఫిబ్రవరి 16: కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నిర్వహించిన దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ములుగు, జయశంకర్ భూపాల పల్లి జిల్లాల్లో విజయవంతమైంది. ఆయా జిల్లాల్లో ప్రజాసంఘాలు, వామపక్షాల ఆధ్వ ర్యంలో నిరసన ర్యాలీలు నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలతో నిరసనలు, ధర్నాలు చేశారు. భూపా లపల్లి జిల్లా కేంద్రంలో వామపక్ష కమిటీ నాయ కులు బండు సాయిలు, క్యాతరాజు సతీశ్ కుమార్, కంపేటి రాజయ్య, చంద్రగిరి శంకర్ ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యాలయం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా వామపక్షాల కమిటీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారంలోకి వచ్చి న తరువాత కార్మికులకు నెలకు రూ. 26వేల కనీస వేతనం ఇవ్వడంలో విఫలమైందన్నారు. కార్మిక చట్టాలను సవరిస్తా నని చెప్పి 44 కార్మిక చట్టాలను ఇ కోడ్‌లుగా కుదించి కార్మికుల పొట్టకొట్టాడన్నారు. దేశంలో కూలీ వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ, ధరలు విపరితంగా పెంచాడన్నారు. మరోసారి బీజేపీని గెలిపిస్తే దేశ సంపదను పూర్తిగా అమ్మే స్తాడన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, రవి కుమార్, శంకర్, భిక్షపతి, చిన్న రాజేందర్,

భూపాలపల్లి రూరల్: : నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న సింగరేణి కార్మికులు

మల్లయ్య, శ్రీకాంత్, శ్రీధర్, లక్ష్మి, సుజాత, శ్రీకాంత్, స్వర్ణలత, కవిత, స్వామి, సదానందం పాల్గొన్నారు. గణపురంలో నిర్వహించిన ర్యాలీలో ప్రజా సం ఘాల నాయకులు ప్రీతి, శ్రీదేవి, రమాదేవి, స్వరాజ్యం, వనమ్మ, ఆగమ్మ, దుబ్లీ, లక్ష్మి, విజయ, ఐలక్క, అనూష, ఆశ వర్కర్లు రమ, సఫియా, విజయ, స్వరూప, కవిత, రాజయ్య పాల్గొన్నారు. భూపాలపల్లి సింగరేణి ఏరియాలోని కేటీకే ఓసీ-3 గనిపై ఐఎ న్‌టీయూసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ గాజర్ల హరికృష్ణ మాట్లాడుతూ కోలిండియా వాటాల అమ్మ కాన్ని మానుకోవాలని, వేలం ద్వారా బొగ్గు బ్లాకుల కేటాయింపులు విరమించుకోవాల న్నారు. పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికుల సమ స్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మి కులు రాములు, సదయ్య, రామకృష్ణ పాల్గొ న్నారు. మహదేవపూర్ మండలంలో అంగన్ వాడీ టీచర్లు, మధ్యాహ్న భోజన కార్మి కులు,జీపీ కార్మికులు సమ్మె నిర్వహించారు. ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం చేప ట్టారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సత్యవాణి, శ్రీలత, మధ్యాహ్న భోజన కార్మి కులు కాల్వపల్లి శారద, సమ్మక్క, సుజాత, జీపీ కార్మికులు రాజబాపు పాల్గొన్నారు. మహాము త్తారం మండలకేంద్రంలో ప్రజాసంఘాలు, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, ఆది వాసి గిరిజన సంఘం, రైతు సంఘాల ఆధ్వ ర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. అంగన్ వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్య క్షుడు మల్లయ్య, పలు సంఘాల నాయకులు

ఏటూరునాగారం : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న కార్యకర్తలు

భూపాలపల్లి జిల్లాకేంద్రంలో ర్యాలీ తీస్తున్న వామపక్ష నాయకులు

ములుగు రూరల్: ములుగులో నిరసన తెలుపుతున్న దవాఖాన సిబ్బంది

జయప్రద, బీమక్క, భద్రమ్మ, లత, నిర్మల, మల్లేశ్వరి, అజంత, సుగుణ, సరిత పాల్గొ న్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో పనిచేస్తున్న కార్మికులు, వైద్య సిబ్బంది మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె కు నల్లబ్యా డ్జీలు ధరించి మద్దతుగా నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు గాజె రమేశ్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఎండీ ఫజల్, మమత, భాస్కర్, సురేశ్, వేణునాయక్, అజిత, భాస్కర్, రాజు, మహాలక్ష్మి, సంధ్య, రమేశ్, కృష్ణ, విజయ్, చం దర్ పాల్గొన్నారు. ఏటూరు నాగారం మండల కేంద్రంలో సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసా య కార్మిక సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభు త్వ వ్యతిరేక విధానాలపై ధర్నా నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్, ఆశ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియ న్ నాయకులు సరిత, మాధవి, రాజ్యలక్ష్మి, సాంబలక్ష్మి, నాగ లక్ష్మి, లలిత, రైతు సంఘం నాయకుడు యాకూ బ్, కృష్ణ పాల్గొన్నారు. వెంకటాపురం (నూగూరు) మండల కేంద్రంలో ఏఐటీయూ సీ, సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు, ఆశ కార్యకర్తలు, పంచాయతీ కార్మికులు ర్యాలీ నిర్వ హించారు. అనంతరం తహసీల్దార్ సర్వర్‌కు వినతి పత్రాన్ని అంద జేశారు. నాయకులు తోట మల్లికార్జునరావు, కట్ల చారి, కుమ్మరి శ్రీను, రాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

రూ. 80వేల కలప స్వాధీనం

ఏటూరునాగారం, ఫిబ్రవరి 16: మండల కేం ద్రంలో కార్పెంటర్ వేణుగోపాల్ ఇంటి వద్ద నిల్వ ఉన్న టేకు కలప శుక్రవారం పట్టుకున్నట్లు రేంజ్ ఆఫీసర్ నరేందర్ తెలిపారు. దీంతో తనిఖీ చేసి సు మారు రూ.80వేల విలువైన కలపను స్వాధీనం చే సుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న కలప నురేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు.

జంపన్నవాగుకు చేరిన లక్నవరం నీరు

తాడ్వాయి, ఫిబ్రవరి 16: గోవిందరావుపేట మండలం లక్నవరం సమస్సు నుంచి విడుదల చేసిన నీరు శనివారం మేడారంలోని జంపన్నవా గుకు చేరాయి. ఈ నెల 21 నుంచి 24 వరకు సమ్మక్క, సారలమ్మ మహాజాతర జరగనున్నం దున ముందస్తుగా అమ్మవార్లను దర్శించుకునేం దుకు అధిక సంఖ్యంలో భక్తులు తరలివస్తున్నారు. భక్తులు స్నానాలు చేసేందుకు ఈనెల 13న ఐబీ శాఖ అధికారులు లక్నవరం సరస్సు నుంచి నీటిని విడుదల చేశారు. శుక్రవారం సాయంత్రం నీరు వాగులోకి చేరుకోవడంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వాగులోకి వచ్చిన నీటిలో కేరింతలు కొడుతూ స్నానాలు ఆచరిస్తున్నారు.

అమ్మవార్ల గద్దెల వద్ద భక్తుల రద్దీ

వనదేవతలకు జన నీరాజనం

- భారీగా తరలివచ్చిన భక్తులు
- జనంతో నిండిపోయిన జాతర పరిసరాలు

తాడ్వాయి, ఫిబ్రవరి 16: మేడారం వనదేవతలైన సమ్మక్క, సారలమ్మలకు భక్తులు నీరాజనాలు పలుకుతు న్నారు. మహాజాతర సమీపించడంతో వివిధ ప్రాంతాల తోపాటు ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా తరలివ స్తున్నారు. దీంతో మేడారం పరిసరాలు రద్దీగా మారుతు న్నాయి. వాహనాలతో పార్కింగ్ స్థలాలు నిండుతు న్నాయి. జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తూ తల్లులకు తలనీలాలను సమర్పించి అమ్మవార్ల గద్దెల వద్దకు చేరుకొని ఎత్తుబెల్లం, నూతన వస్త్రాలు, పూలు, పండ్లు, సారెను సమర్పించి గిరిజన సంప్రదాయ పద్ధతు ల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుంటు న్నారు. అనంతరం తల్లులకు యాటలను, కోళ్లను సమ ర్పించి జాతర పరిసరాలతోపాటు సమీప అటవీ ప్రాంతంలో వంటలు చేసుకుని విందుభోజనాలు చేస్తు న్నారు. మేడారం-పస్రా, మేడారం-తాడ్వాయి దారులు మొత్తం వాహనాలతో నిండిపోయాయి.

ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 16: జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్, ఆదర్శ పాఠశాల ల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించనున్నట్లు డీఈవో రాంకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొగుళ్ల పల్లి మండలంలోని కొర్కిశాల మోడల్ స్కూల్లో కేర్‌టేకర్, అసిస్టెంట్ కుక్, చిట్యాల మోడల్ స్కూల్లో అసిస్టెంట్ కుక్, భూపాలపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వీపర్ కం స్కావెంజర్, భూపాలపల్లి అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్‌లో డే వాచ్‌మెన్, అసిస్టెంట్ కుక్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని తాత్కాలిక పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు చెప్పారు. స్థానిక అభ్యర్థులు 26వ తేదీ వరకు సంబంధిత స్కూల్‌లోని స్పెషల్ ఆఫీసర్, ప్రిన్సిపాళ్లకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 16 : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు బూరుగు రవి డిమాండ్ చేశారు. అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు శుక్రవారం టీఎన్‌జీవోఎస్ ఆధ్వర్యంలో అన్ని విభా గాల ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్‌తో ఉద్యోగులకు అన్యాయం జరుగుతున్నదన్నారు. వెంటనే పాత పెన్షన్ సౌకర్యం కల్పించడంతో పాటు రూ.10 లక్షల ఆదాయ పన్ను పరి మితి పెంచాలన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోఎస్ జిల్లా కార్యదర్శి దశ రథ రామారావు, సురేందర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు అన్వర్, వేణు, వంశీకృష్ణ, గౌస్, శ్రీదేవి, సుజాత, రమణ పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన భూపాలపల్లి డీఎస్పీ

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి డీఎస్పీగా ఏ సంపత్ రావు శుక్ర వారం బాధ్యతలు స్వీకరించారు. ఇంటెలిజెన్స్ విభాగంలో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఆయనను భూపాలపల్లి డీఎస్పీగా నియమిస్తూ డీజీపీ రవిగుప్తా ఉత్తర్వులు జారీ చేశారు.

కాళేశ్వరం ఎస్సైగా భవానీసేన్..

కాళేశ్వరం, ఫిబ్రవరి 16 : కాళేశ్వరం ఎస్సైగా భవానీసేన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు ఆయన కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించి సిబ్బందితో భౌగోళిక పరిస్థితులపై చర్చించారు.

విలాసాగర్‌లో 19న ఇసుక వేలం

కాటారం, ఫిబ్రవరి 16 : మండలంలోని విలాసాగర్‌లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను ఈ నెల 19న బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ నాగరాజు శుక్రవారం తెలిపారు. మానేరు నది నుంచి తీసుకొచ్చి అక్రమంగా నిల్వ చేసిన 393 క్యూబిక్ మీటర్ల ఇసుకను పొందేందుకు ఆసక్తి ఉన్న వారు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగే వేలం పాటకు హాజరు కావాలని కోరారు.

విధుల్లో చేరిన ఎంపీడీవోలు

గోవిందరావుపేట/వెంకటాపూర్, ఫిబ్రవరి 16: మండల పరిషత్ కార్యాలయాల్లో శుక్రవారం ఎంపీడీవోలు విధుల్లో చేరారు. గోవింద రావుపేటలో గార్లపాటి జవహర్‌రెడ్డి, వెంకటాపూర్ ఎంపీడీవోగా రాజు బాధ్యతలు చేపట్టారు. వెంకటాపూర్ ఎంపీడీవో శ్రీనివాస్ హనుమకొండ జిల్లా నడికూడకు బదిలీ కాగా, ఆయన స్థానంలో పెద్ద పల్లి జిల్లా నుంచి వచ్చిన రాజు బాధ్యతలు స్వీకరించారు.

బాధితురాలికి ఆర్థిక సాయం

కాటారం, ఫిబ్రవరి 16 : క్యాన్సర్ బారినపడి మంచానికి పరిమి తమైన కాటారం మండలం ఆదివారంపేటకు చెందిన ఏ రామక్కకు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఏ మారుతి అండగా నిలిచా రు. ఇల్లు లేక, తినడానికి తిండి లేక ఇబ్బందులు పడుతున్న రామక్క పరిస్థితి తెలుసుకొని శుక్రవారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. రూ.3వేల నగదు, నిత్యావసరాలు, పండ్లు అందజేశారు. అవసరమైతే ఆస్పత్రికి తీసుకవెళ్లి చికిత్స అందిస్తామని భరోసా ఇచ్చారు.

అయోధ్యకు తరలిన భక్తులు

ములుగు రూరల్, ఫిబ్రవరి 16: అయోధ్యలో బాలరాముడిని దర్శించుకునేందుకు ములుగు జిల్లా నుంచి 195 మంది భక్తులు శుక్రవారం తరలివెళ్లారు. తొలుత డీఎల్‌ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ప్రభుత్వ దవాఖాన వరకు రామ భక్తిపాటలతో ర్యాలీ నిర్వహించారు. తరలివెళ్లిన వారిలో గండ్రకోట కుమార్, జినుకల కృష్ణాకర్‌రావు, రవిరెడ్డి, రాజ్‌కుమార్, శ్రీహరి, సతీశ్, బలరాం, శోభన్, స్వరూప, కుమార్, విశ్వనాథ్, సాగర్, రమేశ్, నాగరాజు, శ్రీనివాస్, దేవేందర్, సతీశ్, లింగయ్య, గట్టుమల్లు, వెంకటేశ్ ఉన్నారు.

కారు, బైక్ ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

మరొకరికి స్వల్ప గాయాలు

మహదేవపూర్, ఫిబ్రవరి 16 : వేగంగా వెళ్తున్న కారు బైక్‌ను ఢీకొన డంతో ఒకరికి తీవ్ర గాయాలు కా గా, మరొకరికి స్వల్పగాయాలయ్యా యి. ఈ ఘటన మండల కేంద్రంలో ని అయ్యప్ప స్వామి ఆలయ సమీ పంలో శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. రాపల్లి కోట గ్రామానికి చెందిన బొచ్చు రాజు ద్విచక్ర వాహనం పై కాటారం లోని ఓ ఫంక్షన్‌ను వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రమేశ్ కారులో కాళేశ్వరం నుంచి కాటారం వైపు వస్తూ అదుపు తప్పి ఎదురుగా వస్తు న్న బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో రాజు కు తీవ్ర గాయాలు కాగా, కారు డ్రైవ ర్ రమేశ్‌కు చెయ్యి విరిగింది. స్థాని కులు చికిత్స కోసం వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. రాజు పరిస్థితి విషమంగా ఉండడంతో వ రంగల్ ఎంజీఎం దవాఖానకు తీసు కెళ్లారు. రాజు భార్య ఫిర్యాదు మేర కు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై ప్రసాద్ వెల్లడించారు.

గాయపడిన బొచ్చు రాజు

ఉత్తమ ఫలితాల కోసం కృషి చేయాలి

ములుగు రూరల్, ఫిబ్రవరి 16: పదో తరగతి వార్షిక పరీ క్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో అబ్దుల్‌హై అన్నారు. శుక్రవారం ములు గులో ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ వార్షిక పరీక్షలపై విద్యార్థులకు భయాందోళన తొలగిం చాలన్నారు. తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి విద్యా ర్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలన్నారు. డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, విద్యాశాఖ కో ఆర్డినేటర్లు సుదర్శన్‌రెడ్డి, రాజు, సాంబయ్య, రమాదేవి, జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికులుంటే చర్యలు తప్పవు

మల్హర్, ఫిబ్రవరి,16 : ఇసుక క్వారీల్లో బాల కార్మికులుంటే చర్యలు తప్పని మల్లారం పంచాయతీ కార్యదర్శి చెలుకల రాజు అన్నా రు. కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పరిధిలోని దబ్బగట్టు ఇసుక క్వారీ డంపింగ్ యార్డ్‌ను శుక్రవారం ఆయన పరిశీలించి అక్కడ పని చేస్తున్న వారికి అవగాహన కల్పించారు. ఒక వేళ బాలలతో పనులు చేయిస్తే క్వారీని సీజ్ చేస్తామని నిర్వాహకులను హెచ్చరించారు.

భూపాలపల్లి డీపీఆర్వోగా శ్రీనివాస్‌రావు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 16 : జయశం కర్ భూపాలపల్లి డీపీఆర్వోగా ఎస్ శ్రీనివాస్‌రా వును నియమిస్తూ సమాచార పౌరసంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఎం హనుమంతరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పౌర సంబంధాల అధికారిగా ఓడీపై విధులు నిర్వహి స్తున్న వీ శ్రీధర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఓడీపై పౌర సంబంధాల అధికారిగా పని చేస్తున్న శ్రీనివాస్‌రా వును భూపాలపల్లికి బదిలీ చేశారు.

రేపు భూపాలపల్లి జడ్పీ సర్వసభ్య సమావేశం

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 16 : జయశంకర్ శంకర్ భూపాలపల్లి జడ్పీ సర్వసభ్య సమా వేశం రేపు (ఆదివారం) ఉదయం 10 గంట లకు మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి అధ్యక్షతన నిర్వహిం చనున్న ట్లు సీఈవో విజయలక్ష్మి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీటీసీలు, ఎంపీ పీలు, ఆ యా శాఖల జిల్లా అధికారులు, సకా లంలో హాజరుకావాలని ఆమె సూచించారు.

ములుగు జిల్లాకు ఆరేళ్లు

- 33వ జిల్లాగా ఏర్పాటు చేసిన కేసీఆర్
- అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న జిల్లా

ములుగు, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): ములు గు జిల్లా ఆవిర్భవించి నేటితో ఆరేళ్లు పూర్తయ్యాయి. ఏజెన్సీ ప్రాంత ప్రజల మనోభావాలను గౌరవిస్తూ గత సీఎం కేసీఆర్ తన బర్త్ డే కానుకగా రాష్ట్రంలో 33వ జిల్లాగా ప్రకటించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏడు మండలాలు, ఖమ్మం జిల్లాలోని రెండు మండలాలను కలుపుకొని తొమ్మిది మండలాలతో ములుగు జిల్లాగా ఏర్పాటైంది. గ్రామ పంచాయతీగా ఉన్నప్పటికీ జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి జిల్లా కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అన్ని జిల్లాలతో సమానంగా నిధులు కేటాయించడంతో ఇతర జిల్లాలకు దీటుగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతూ వస్తోంది. వెంకటాపూర్ మండలం పాలంపే టలోని కాకతీయులు నిర్మించిన రామప్ప దేవాలయా నికి యునెస్కో గుర్తింపు జిల్లాగా ఏర్పాటైన తర్వాతే లభించడంతో ప్రపంచంలో ములుగుకు ప్రత్యేకత సంత రించుకుంది. రాష్ట్రంలోనే అధికంగా అటవీ ప్రాంతం ఉన్న ములుగు జిల్లా పర్యాటక పరంగా కూడా అభి వృద్ధి చెందుతోంది. మల్లూరు, లక్నవరం, బొగత, ముత్యంధార, గోదావరి పరివాహక ప్రాంతానికి నిరం తరం పర్యాటకుల తాకిడి పెరుగుతోంది. రెండేళ్లకోసారి తాడ్వాయి మండలం మేడారంలో జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర జిల్లా ఏర్పాటు తర్వాత స్థానిక అధికారుల పర్యవేక్షణ కారణంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విజయవంతం అవుతున్నది. జిల్లా ఏర్పాటైన తర్వాత అన్ని కార్యాలయాలు ఏర్పాటై ఐఏఎస్, ఐపీఎస్‌లతోపాటు ఇతర అధికారులు అందు బాటులో ఉంటూ విధులు నిర్వర్తిస్తున్నందున ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి.

ములుగు జిల్లా కేంద్రం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు 2 వేలకు 1గజం భూమి, యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు, జీడికల్లు రామాలయ, ప్రసిద్ధ శివాలయం దగ్గర్లో, స్పాట్ రిజి. 100% వాస్తు. Cont: 9030769178. NTW-00

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనవైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720. NT-313892

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899. NT-319440

CHANGE OF NAME

★I, VEERAIAH BOLLIKONDA (Old Name), S/o. BOLLIKONDA GANGAIAH, R/o. H.No. 2-8-294/A, Raghavendra Nagar, Phase-II, NGO's Colony, Waddepally, Hanumakonda Dist., T.S., I have changed my name as VEERENDAR BOLLIKONDA (New name), S/o. BOLLIKONDA GANGAIAH, as per Aadhar Card. NTW-00

CHANGE OF NAME

★MALAY MAHESH, S/o. Ramaliingaiah, R/o. 2-5-90, Near Railway Station, Mahabubabad-506 101. Changed My Name as MALE MAHESH. NT-96594

★PASUPPULETI NAVEEN KUMAR, S/o. Yadhagiri, R/o. 4-4-83, Sai Mandir Road, Mahabubabad- 506101. Changed My Name as PASUPULETI NAVEEN KUMAR. NT-96594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీత